https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
పేజీలు : 12 | శుక్రవారం అక్టోబర్ 06-2023 | https://vijayamdaily.com



## బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదు..
# చేతల ప్రభుత్వం..!

- తెలంగాణలో ప్రజాసంక్షేమమే ప్రధాన ఎజెండా
- ఇచ్చిన మాటను బీఆర్ఎస్ నిలబెట్టుకుంది
- పేదలకు అందిస్తున్న వరం గృహలక్ష్మి పథకం
- కేసీఆర్‌కు అండగా నిలవాలి
- సాకారమైన పేదల సొంతింటి కల
- నియోజకవర్గ వ్యాప్తంగా మూడువేల మందికి అందనున్న గృహలక్ష్మి పథకం
- గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ షురూ
- పండుగ వాతావరణం లొ గృహలక్ష్మి మంజూరు పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

5లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని..చేతుల ప్రభుత్వమని, చెప్పిందల్లా చేసి చూపించడంతో పాటు, చెప్పిన సంక్షేమాభివృద్ధి పథకాలను సైతం చేసి చూపించే ఏకైక ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పునరుద్ఘాటించారు. పేద, సామాన్య ప్రజలకు అందిస్తున్న వరం గృహలక్ష్మి పథకం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన పత్రాలను గురువారం భక్త రామదాసు కళాక్షేత్రంలో లబ్దిదారులకు మంత్రి పువ్వాడ పత్రాల పంపిణి చేశారు.అనంతరం మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలనెరవేర్చిన మహానుభావుడు, ఆత్మబంధువు మన సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఇళ్లు లేని వారు ఉండకూడదు అనేదే కేసీఆర్ ఆకాంక్ష అన్నారు.

## ప్రశ్నించే గొంతుకలపై
# బీజేపి పంజా..!

- పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడమేంటీ మోడీజీ
- తొమ్మిదేళ్లుగా భావ ప్రకటనా స్వేచ్ఛ హరింపు
- దాడులను నిరసిస్తూ అంబేద్కర్ సాక్షిగా వివిధ పక్షాలు నిరసన
- హాజరైన జర్నలిస్ట్ సంఘాల నాయకులు



ఖమ్మం, అక్టోబర్ 5(విజయంన్యూస్):

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛపై దాడి చేస్తోందని, భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాసిందని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. దేశానికి వ్యతిరేకంగా చైనా నుంచి నిధులు పొందుతోందన్న ఆరోపణ మోపి ఆన్ లైన్ పోర్టల్ న్యూస్ క్లిక్‌పై కక్ష సాధింపు చర్యలకు దిగిందన్నారు. మీడియా సంస్థలు, జర్నలిస్టులపై దాడులను నిరసిస్తూ ఖమ్మం జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ పక్షాలు, జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నిరసనలో భాగంగా నున్నా మాట్లాడారు. న్యూస్ క్లిక్ మీడియా సంస్థపై దాడి చేయడమే కాకుండా అందులో పనిచేస్తున్న పలువురు పాత్రికేయులు, ఉద్యోగుల నివాసాలపై ఢిల్లీ పోలీసులు దాడులు జరిపారన్నారు. 5లో..

## రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి
# బలంగా వీస్తోంది

### సీఎం కేసిఆర్‌కి ఓటమి భయం పట్టుకుంది
### ఎల్ డీఎం నియోజకవర్గ సమావేశంలో మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్




(సత్తుపల్లి-విజయం న్యూస్)

రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి బలంగా వీస్తుందని, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించి అధికారం స్వంతం చేసుకుంటుందని మాజీ మంత్రి, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ అన్నారు. లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ (ఎల్‌డీఎం) సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో.. సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలోని మాజీమంత్రి సంభాని క్యాంప్ కార్యాలయం నందు లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ఫెసిలిటేటర్ల శిక్షణ కార్యక్రమం మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంభాని చంద్రశేఖర్ పాల్గొనగా ముఖ్య అతిథిగా ఎల్.డీ.ఎం నేషనల్ కో - ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సంభాని మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి బలంగా వీస్తున్నదని, పేదవాడి జీవితంలో వెలుగులు రావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనే భావన ప్రతి ఒక్కరిలో వచ్చిందని అన్నారు. ప్రభుత్వ మోసపూరిత హామీల గురించి ప్రజలకు తెలపుటలో ప్రతి ఒక్కరూ కంకణబద్దులై కష్టపడి పనిచేయాలని గడప గడపకు కాంగ్రెస్ గ్యారెంటీలను కరపత్రాల ద్వారా అందించి, ప్రచారం నిర్వహించాలని ఎల్.డీ.ఎం మీటింగులో నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతి గ్రామంలో ప్రతి ఫెసిలిటేటరు చురుగ్గా పనిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో హుజురాబాద్ ఎన్నికల్లో నాటి దళితుల ఓట్ల కోసం దళితబందు పథకం ప్రవేశపెట్టి తెలంగాణలోని దళితులందరికీ దళితబంధుని ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

5లో..

# ఘనంగా "ఆర్టీసీ రక్షణ-కార్మికుల త్యాగాల దినం"

### అమరులైన ఆర్టీసీ ఉద్యోగులను స్మరిస్తూ ఖమ్మంలో ఘననివాళులు

### ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి జెఏసి నేతల విజ్ఞప్తి




**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**
ఆర్టీసీ రక్షణ,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం జరిగిన చారిత్రాత్మక 55 రోజుల ఆర్టీసీ కార్మికుల సమ్మె పోరాటంలో అమరులైన ఆర్టీసి కార్మిక,ఉద్యోగ అమరవీరును స్మరిస్తూ ఖమ్మంలో ఆర్టీసీ ఉద్యోగులు ఘనమైన నివాళులు అర్పించారు. గురువారం మధ్యాహ్నం ఖమ్మం బస్సు డిపో వద్ద ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఖమ్మం డిపో కన్వీనర్ గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన "ఆర్టీసీ రక్షణ-కార్మికుల త్యాగాల దినం" కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొని ఆర్టీసీ అమరవీరుల చిత్రపటానికి పూలు,పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, ఆర్టీసీని పరిరక్షించాలని, ఆర్టీసీ కార్మికోద్యమ అమరవీరులారా జోహార్ అని ఆర్టీసీ ఉద్యోగులు నినదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం రీజినల్ జేఏసీ చైర్మన్ పాటి అప్పారావు,కన్వీనర్ పిట్టల సుధాకర్ లు అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం ప్రసంగిస్తూ,ఆర్టీసీ ఉద్యోగుల్ని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ,విలీనం కంటే ముందే అమలు జరపాల్సిన 2017 మరియు 2021 సంవత్సరాల వేతనాల సవరణ లు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. 2013 సంవత్సరపు వేతన సవరణకు సంబంధించిన 50 శాతం బాండ్ డబ్బులను వెంటనే చెల్లించాలని,పెండింగ్ లో ఉన్న కరువుభత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని, యాజమాన్యం సిసిఎస్ మరియు పి ఎఫ్,ఎస్ ఆర్ బి ఎస్ బకాయిలను వెంటనే ఆయా సంస్థలకు జమ చేయాలని, రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ లేవనెత్తినటువంటి విలీనం కంటే ముందున్న సమస్యలను పరిష్కరించాలని,సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాలతో చర్చించాలని వారు ఆర్టీసీ యాజమాన్యానికి మరియు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) ఖమ్మండిపో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర, రీజియన్ నాయకులు గడ్డం లింగమూర్తి, బొలికొండ వెంకన్న, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, ఎండి అన్వర్, పర్వీన్, గుగ్గిళ్ళ రోశయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, బూదాటి శ్రీనివాసరెడ్డి, బి.శంకర్, బి.మధు, ఎ.ఆర్.ప్రసాద్, అక్కౌంట్స్ వీరయ్య, కె.ఎన్. చారి, గడల శ్రీనివాసరావు, గురవయ్య, కే.వెంకటేశ్వర్లు, కె.పి.రెడ్డి పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని అమలు చేయాలి

### జలగం నగర్ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 5(విజయంన్యూస్):**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నేటి నుండి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని అమలుచేస్తున్నట్లు, దీనికి అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ జలగం నగర్ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథక ఏర్పాట్లను తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, చేపడుతున్న అల్పాహారం, తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన అభ్యాసంతో పాటు, పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశగా ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఈ పథకం ద్వారా పౌష్టిక అల్పాహారం అందించనున్నట్లు ఆయన అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా విద్యపై విద్యార్థుల దృష్టిని పెంచాలని లక్ష్యంగా ఈ పథకం అమలుచేయనున్నట్లు ఆయన తెలిపారు. అన్ని పాఠశాల పనిదినాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ ఈ పథకం అందుబాటులో ఉంటుందని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా విద్యా శాఖ అధికారి ఏ. సోమశేఖర శర్మ, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ రవీందర్ రెడ్డి, ఎంపీఓ రాజారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయలు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.




# భారత్‌కు 'వరల్డ్ కప్' తీసుకురావాలి

### టీమ్ ఇండియాకు శుభాకాంక్షలు

**ఖమ్మం, అక్టోబర్ 5(విజయంన్యూస్):**
స్వదేశీ అభిమానుల మద్దతుతో భారత జట్టు వరల్డ్ కప్ ఫేవరెట్ గా బరిలోకి దిగుతుండటంతో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్ ఆద్వర్యంలో అసోసియేషన్ సభ్యులు భారత్ క్రికెట్ జట్టుకు విజయ సంకేతాన్ని తెలియజేస్తూ గురువారం ఇండియా క్రికెట్ టీంకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్ మాట్లాడుతూ... టీ 20, ఒన్ డే, టెస్ట్ మ్యాచ్ లలో ప్రపంచంలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న టీం ఇండియా సునాయాసంగా వరల్డ్ కప్ తీసుకురావాలని ఆకాంక్షించారు. 13వ ప్రపంచ కప్ ప్రారంభమైన సందర్భంగా భారత అభిమానుల కోరిక మేరకు ఇండియా క్రికెట్ టీం అత్యంత ప్రతిభ కనబరిచి ప్రపంచ కప్ సాధించాలని ఎవిలియన్ గ్రౌండ్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా టీమ్ ఇండియాకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకట్, సుదర్శన్, రాకం శ్యామ్ బాబు, గ్రానైట్ భాస్కర్, హరిబాబు నర్సింహారావు, శ్రీనివాస్, డాక్టర్ నర్సింహారావు, వెంకట్ బాబు, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై కావాలనేదే లక్ష్యం...





**ఏన్కూరు, అక్టోబర్ 5(విజయం న్యూస్):**
కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో పలువురు యువతి, యువకులు తమ సత్తా చాటారు. మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామానికి చెందిన ఇద్దరు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఒకరు ఏఆర్ విభాగంలో ఎంపిక కాగా, మరొకరు టీఎస్ ఎస్పీ విభాగంలో కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. టిఎల్ పేట గ్రామానికి చెందిన ఎస్కే.మదర్ బి ఏ ఆర్ విభాగం కానిస్టేబుల్ ఎంపిక కాగా, పాశం గోపి టీఎస్ ఎస్పీ విభాగంలో కానిస్టేబుల్ గా ఎంపికయ్యాడు. ఇటీవల విడుదలై ఎస్ఐ ఫలితాల్లో మదర్ బి ఒక్క మార్కులో ఉద్యోగం చేజారిపోయింది. మదర్ బి తల్లిదండ్రులు ఎస్.కె రంజాన్ బి, ఉద్దండ్ సాహెబ్. చిన్నతనంలో తండ్రి చనిపోవడంతో తల్లి రంజాన్ బి పిల్లలను కష్టపడి చదివించింది. ఇందుకు తాతయ్య హుస్సేన్ సాహెబ్ సహకారం తోడైంది. ఫలితంగా మదర్ బి కష్టపడి చదివి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయింది. టిఎస్ఎస్పి విభాగంలో ఎంపికైన పాశం గోపి తల్లిదండ్రులు పాశం నరసింహారావు, లక్ష్మి తల్లిదండ్రుల సహకారంతో కష్టపడి చదివి టిఎస్ఎస్పి విభాగంలో కానిస్టేబుల్‌గా ఎంపిక అయ్యాడు. ఉద్యోగం చేసుకుంటూనే పోటీ పరీక్షలకు సిద్ధం అవుతానని సివిల్ ఎస్సై కావాలనేది తమ లక్ష్యమని మదర్ బి, గోపి తెలిపారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిఫోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# సకల జనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

- తెలంగాణలో మత సామరస్యాన్ని చాటి చెబుతోంది
- అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేస్తున్నాం
- మైనార్టీ బంధు పథక లబ్దిదారులకు చెక్కులను మంజూరు చేసిన మంత్రి పువ్వాడ అజయ్



**ఖమ్మం,అక్టోబర్ 5(విజయంన్యూస్)**

సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం వీడిఓస్ కాలనీ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న మైనార్టీ బందు-120 పథకం ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తెలంగాణ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ (టిఎస్ఎంఎఫ్సి) అధ్వర్యంలో మైనారిటీ నిరుద్యోగ యువతకు జీవనోపాధి పొందడానికి ప్రవేశపెట్టిన నిరుద్యోగ యువతకు అందిస్తున్న డ్రైవర్ కం ఓనర్ పథకం ద్వారా మంజూరైన రెండు కార్లను మంత్రి లబ్ధిదారులకు అందించారు. మైనర్టీ సంక్షేమ శాఖ ద్వారా ఖమ్మం కు మంజూరైన 400 కుట్టు మిషన్‌లను మంత్రి మహిళలకు పంపిణి చేశారు. ఈ సందర్భం గా మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనిక పాలన, తెలంగాణలో హిందూ, ముస్లిం ఐక్యతను పటిష్టం చేస్తూ, గంగా జమునా తహజీబ్‌ను కాపాడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతోందన్నారు. మైనారిటీలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి క్యాబ్స్ వాహనాలు, వంద శాతం సబ్సిడీతో ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న మైనారిటీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో యువతకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి ప్రభుత్వం వాహనాలను అందజేయడం జరిగిందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని భావించి మైనార్టీ శాఖ అధ్వర్యంలో 200 మంజూరు చేయగా ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి ఖమ్మంలో ప్రత్యేకంగా 400 కుట్టు మిషన్ లను మంజూరు చేయించి పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ పొందిన మైనారిటీ మహిళలకు పంపిణి చేస్తున్నామని వివరించారు. ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, కుట్టు మిషన్ ల ద్వారా చిన్న మొత్తంలో సంపాదన వచ్చినా ఇంట్లో పిల్లలకు ఫీజులు, కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటుందన్నారు. అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేస్తూ వారు ఆర్థికంగా బలోపేతం చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అందజేసి రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసుకోవడానికి అండగా నిలబడిరదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలను ఆదుకుంటున్నా రాష్ట్ర తెలంగాణ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సెక్యులర్ వైఖరి, తెలంగాణలో మత సామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం దేశంలోని ఏ రాష్ట్రమూ తెలంగాణ స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు చేయలేదని వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, జెడ్పీటీసీ ప్రియాంక, కార్పొరేటర్ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళీ, పాకాలపాటి విజయనిర్మల, ఆలియ, మక్బూల్, చిరుమామిళ్ళ లక్ష్మీ, దాదే అమృతమ్మ, పగడాల శ్రీవిద్య, వలరాజ్, పాలేపు విజయ, అశ్రీఫ్, ఖమర్, తాజుద్దీన్, నాగులమీరా, షేక్ షకీన, ఇస్సాక్, తౌసిఫ్(బాబీ), షంశుద్దిన్ తదితరులు ఉన్నారు.

# డంపింగ్‌యార్డు పొగతో ఇక్కట్లు



**(ఖమ్మం కార్పోరేషన్-విజయంన్యూస్)**

ఖమ్మం నగరంలో బీసీ కాలనీ రాపర్తి నగర్‌లో డంపింగ్ యార్డు నుంచి వస్తున్న పొగలతో జనం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రోడ్డుపైకి వస్తున్న దట్టమైన పొగతో కనిపించని ఎదురుగా వస్తున్న వాహనాలు ఘాటైన పొగతో ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ వద్ద వచ్చే మంటలను బ్లో అవుట్‌ను తలపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోకపోతే ప్రమాదాలు తప్పవని, అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని సిబ్బంది సేకరిస్తున్న చెత్తనంతా ఖమ్మం నగరంలో ఒకే ఒక్క డంపింగ్ ఉండటం వలన రోజువారీ చెత్తకు నిప్పం టిస్తుండడంతో ఆ ప్రాంతమంతా ఘాటైన పొగలు నిండుకుని సమీపంలో ఉన్న వారు పీల్చుకోవడం వల్ల దగ్గు, ఊపితిత్తుల సమస్యలు భారీగా వస్తున్నా యంటున్నారు. ఇక్కడ వున్న మంటలు రాత్రిపూట బ్లోఅవుట్‌ను తలపిస్తోంది. డంపింగ్ యార్డు గాలి వల్ల అతి సమీపంలో మంటలు వస్తుండటంతో దగ్గరలో ఉన్న ఇండ్ల వారికి భయం కలుగుతోంది. ఈవిషయంపై అనేక సార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకొనే నాథుడే లేడు డంపింగ్ యార్డ్ వెంటనే ఇక్కడి నుంచి మార్చి ఆరోగ్యాలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి.

### ఆందోళన చేసిన స్థానికులు.. మద్దతు తెలిపిన రాజకీయ నాయకులు

ఈమేరకు డంపింగ్ యార్డ్‌కు తరలివెళ్తున్నమున్సిపాలిటీ చెత్త ట్రాక్టర్లు, ఆటోలను స్థానికులు, ఇండ్ల యజమానులు నిలిపి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర కమిటీ, సీపీఐ, సీపీఎం నగర కమిటీ నాయకులు, అన్ని పార్టీల నాయకులు అక్కడకు చేరి స్థానికులకు తోడుగా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అద్యక్షులు మొహమ్మద్ జావేద్ మాట్లాడుతూ డంపింగ్ యార్డు నుంచి వస్తున్న పొగలతో జనం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈ పొగలతో పక్కనే ఉన్న నేషనల్ హైవేలో వెళుతున్న వాహనాలకు పెను ముప్పుగా మారుతోంది. గాలి ఎక్కువగా వీస్తున్న సయమంలో ఈదట్టమైన పొగలు ఆప్రాంతమంతా కమ్ముకుంటుండడంతో ఆప్రాంతం ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఇలాంటి ఘటనలో ఏదైనా వాహనాలు ఎదురెదుగా ఢీ కొంటే పెను ముప్పు తప్పదని వాహనదారులు ఆందోన వ్యక్తం చేస్తున్నారు. ఈ డంపింగ్ యార్డులో మంటలు పెట్టినప్పుడల్ల ఆప్రాంతంలో నివాసముండే వారికి ఆరోగ్య సమ స్యలు వస్తున్నాయి. ముఖ్యంగా ఈ కలుషితగాలి పీల్చుకోవం వల్ల ఊపిరితిత్తుల సమస్య తలెత్తుతోం దని సమీపంలోని నివాస గృహాల వారు, ఇప్పటికే అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితంలేదన్నారు. కుళ్లిపోయిన చెత్తతో ఆ దుర్వాసన వెదజల్లుతోందంటున్నారు. మంత్రి కేటీఆర్ ఖమ్మం చాలా అభివృద్ధి చెందింది అని ప్రగల్భాలు పలకటం ఈ రోజు వరకు రెండు సార్లు పాలకవర్గాలు బీఆర్ఎస్ పార్టీకి చెందిన. వారైనప్పటికి డంపింగ్ యార్డ్ సమస్య తీర్చడంలో మంత్రి అజయ్ కుమార్ విఫలమయ్యారు అని దుయ్యబట్టారు. ఇంత ఆందోళన జరుగుతున్నప్పటికి కనీసం ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ రాకపోవటం ప్రజల పట్ల వీరికి కనీస బాధ్యత లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఊపా అధ్యక్షులు కొంటేముక్కుల నాగేశ్వరరావు, ఏలూరి రవికుమార్, సయ్యద్ మహమూద్ , కోయిని వెంకన్న, వివిధ పార్టీల నాయకులు బొడ వీరన్న, పోటు కళావతి, బొడా రమేష్, చంద్రశేఖర్, పాలడుగు నాగేశ్వరరావు, తది తరులు పాల్గొన్నారు





vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# ఖమ్మాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతా

**ఖమ్మంప్రతినిధి, అక్టోబరు 5(విజయంన్యూస్)**

ఖమ్మం నగరం ప్రతి డివిజన్‌లో నిరంతరం అభివృద్ధి పనులను చేపట్టి నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం మంత్రి ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 10, 26, 37, 39, 40, 42వ డివిజన్లలో రూ.2.10 కొట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 40వ డివిజన్ జమ్మిబండ వద్ద ఎస్‌డిఎఫ్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్లు, ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్, సిడిపి నిధులు రూ.10లక్షలతో నిర్మించనున్న టాయిలెట్స్ నిర్మాణ పనులకు పనులకు శంకుస్థాపన చేశారు. 42వ డివిజన్ నిజంపేట లో ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.18లక్షలతో సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 37వ డివిజన్ ఖిల్లా రోడ్ నందు సుడా నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్ నిర్మాణ పనులను ప్రారంభించారు. 39వ డివిజన్ శివాలయం రోడ్ వద్ద సుడా నిధులు రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్ ను మంత్రి



ప్రారంభించారు. సిడిపి నిధులు రూ.10 లక్షలతో మజీద్ నందు టాయిలెట్స్, కాంపౌండ్ వాల్ ప్రారంభించారు. 26వ డివిజన్ రిక్కా బజార్, వెంకట్ గిరి రోడ్ గేట్ వద్ద ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.35 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుడా నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన బిటి, సీసీ రోడ్లను ప్రారంభించారు. 10వ డివిజన్ ఎస్‌ఆర్ అండ్ బిజిఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుడా నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్‌ను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరాభివృద్ధిలో చిత్తశుద్ధితో, నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తుమని, ఇక్కడ అందించిన సంక్షేమం ఎక్కడ జరగలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా ధరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగుతుందన్నారు. ఇప్పటికే 2వేల మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్దిదారులకు అందజేయడం జరిగిందని. ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి 4వేల మందికిప్రభుత్వ ఉత్తర్వునెం.58 ద్వారా వారికే పట్టాలు ఇచ్చి పూర్తి హక్కు కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు. అనంతరం గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, సుడా ఛైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, దాదే అమృతమ్మ సతీష్, మడురి ప్రసాద్, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి రావు, నాయకులు పగడాల నాగరాజు, లక్ష్మీ ప్రసన్న, పునుకొల్లు రాం బ్రహ్మం, గౌతం బాబా, కొండల్, అసిఫ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పాలేరుకు బస్టాండ్..కాంగ్రెస్‌తోనే సాధ్యం



**పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

**నేలకొండపల్లి మండలంలో గడప గడపకూ కాంగ్రెస్**

**(నేలకొండపల్లి-విజయంన్యూస్):**

పాలేరుకు బస్టాండ్ కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకూ కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి ప్రసాద్ రెడ్డి గ్రామంలోని ప్రతి గడపకూ తిరుగుతూ హస్తం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి నియోజక వర్గానికి బస్టాండ్ ఏర్పాటు చేయాలని పాలేరు ప్రజలు కోరుతున్నా ఇప్పుడున్న అధికార బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. వారి కోరికను తీర్చేందుకు రాబోయే ఎన్నికల్లో అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశు ద్ధితో ఉందన్నారు. ప్రజల ఆశీస్సులు... దీవెనలతో అధికారంలోకి రానున్న హస్తం పార్టీతోనే వారి కలనెరవేరుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఆనతి కాలంలోనే బస్టాండ్ ఏర్పాటుకు శంఖుస్థాపన తమ ప్రభుత్వం చేపడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు



నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, శ్రీనివాస రెడ్డి, చెర్వు స్వర్ణ, మీసా నాగేశ్వరరావు, కట్టెకోల నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, ఎస్.కె. మదార్ తదితరులు ఉన్నారు.

## దేవాలయ అర్చకుల హర్షం

**ఏన్కూరు,అక్టోబర్5(విజయం న్యూస్):**



రాష్ట్రంలో పలు ఆలయాలకు దూప, దీప నైవేథ్య పథకాన్ని వర్తింపచేస్తూ ప్రభుత్వం నిర్ణయించడం పట్ల పలు ఆలయాల అర్చకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల నుంచే అర్చకుల గౌరవ వేతనాన్ని పదివేల రూపాయలకు పెంచి అమలు చేయటం పట్ల వారంతా ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు. ఎంతోకాలం నుంచి అర్చకులు దేవాలయాల్లో పనిచేస్తున్నారు. వీరు వేతనం పెంచడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏన్కూరు మండలంలో పలు దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు ఈ పథకం వర్తించనుంది.




## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఏన్కూరు. అక్టోబర్ 5( విజయం న్యూస్)**

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి బాదావత్ బుజ్జి కోరారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పోర్ట్స్ కిట్లు , బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలానికి 20 స్పోర్ట్స్ కిట్లు రాగా,10770 బతుకమ్మ చీరలు వచ్చాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలనుఏర్పాటు చేసిందని, తెలంగాణ ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలను ప్రభుత్వం ఇస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్ చిర్రా రుక్మిణి, రైతుబంధు కన్వీనర్ మేడా ధర్మారావు, తహసిల్దార్ సి.హెచ్.ఎస్.శేషగిరిరావు, ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ, ఎంపీటీసీలు చీరాల కృష్ణవేణి, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి బలంగా వీస్తున్నది

(మొదటిపేజీ తరువాయి..)

కానీ నేటికీ కూడా ఆ హామీ నెరవేర్చలేదు ఇది కూడా గతంలో దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమిలాంటి మోసపూరిత హామీనేనని ఇప్పుడు మరోసారి దళితులందరికీ దళితబంధు పేరు చెప్పి మోసం చేయడం కొరకు బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధమైందని సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులని




కేటీఆర్ గారడీమాటలు నమ్మే అంత పిచ్చివాళ్ళు కాదని అన్నారు. సీఎం కేసిఆర్ కు ఓటమి భయం పట్టుకుందని




తెలిపారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, రైతులు, పేదలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పాలనలో అన్ని విధాలుగా మోసపోయారని వచ్చే ఎన్నికలలో ఈ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలనే కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. అలాగే అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథక కార్మికుల డిమాండ్లను సత్వరమే పరిష్కరించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనిల్ కుమార్, బెల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ... సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కచ్చితంగా గెలుపే లక్ష్యంగా ప్రతి బూత్ లో డోర్ టూ డోర్ వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఫెసిలిటేటరు కచ్చితంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ కష్టపడి రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రతి ఫెసిలిటేటరు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా తీర్చిదిద్దాలని, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లు, వరంగల్ రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, సోనియాగాంధీ 6 గ్యారంటీలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎసీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, దగ్గుల రఘుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కనపర్తి కుమారి, పెనుబల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్లమూడి కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడమసింహం వంశీ, తోట రాజేష్, కటికి కిరణ్, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, కీసర శ్రీనివాసరెడ్డి, తోట జనార్ధన్, పోతురాజు నరేంద్ర ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలపై బీజేపి పంజా




(మొదటిపేజీ తరువాయి..)

సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నివాసంపైనా దాడి చేయడాన్ని ఖండించారు. పాత్రికేయులను నిర్బంధించి వారి ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిజాన్ని నిర్భయంగా చెప్పే మీడియా గొంతును ఉద్దేశపూర్వకంగా నొక్కుతోందన్నారు. న్యూస్ క్లిక్ పోర్టల్‌లో ప్రస్తుతం పని చేస్తున్న, గతంలో పనిచేసిన పాత్రికేయులు విలేకరులు ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరిపారని అన్నారు. న్యూస్ క్లిక్ కంట్రిబ్యూటర్ అనురాధ రామన్ సత్యా తివారీ అదితి నిగమ్ సుమేదా పాల్‌ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. న్యూస్ క్లిక్ సంపాదకుడు ప్రబీర్ పుర్కాయస్థతో పాటు పలువురు ఆ సంస్థ ఉద్యోగుల ఇళ్లపై దాడులు నిర్వహించినట్లు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ తెలిపారు. ఈ దాడులను ప్రజాస్వామ్యవాదులు ఖండిరచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మోడీ 9 ఏళ్ల పాలనలో జర్నలిస్టులపై దాడులు అధికమయ్యాయని ప్రత్యామ్నాయ పౌర సమూహం సభ్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. భావ ప్రకటన స్వేచ్ఛపై దాడి చేస్తే సహించేది లేదని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు సంఘాల నేతలు కె.రాంనారాయణ, ఏనుగు వెంకటేశ్వర్లు, చిర్రా రవి కె. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య శక్తుల మద్దతు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని డీసీసీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ఎన్డీ నేతలు గిరి వీవీ రావు సీపీఐ (ఎం) జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్ బండి రమేష్ వై. విక్రమ్ కల్యాణం వెంకటేశ్వరరావు మాదినేని రమేష్ ఎం. సుబ్బారావు,నందిపాటి మనోహర్, ఎస్. నవీన్ రెడ్డి, బషీర్, ఎంఏ జబ్బార్, నాగుల్ మీరా, భూక్యా శ్రీనివాస్, రమ్య సీపీఐ నేతలు సలాం, పోటు కళావతి,తాటి నిర్మల, సీసీఏ సభ్యులు కాకి భాస్కర్ దేవిరెడ్డి విజయ్ డాక్టర్ చీకటి భారవి, రవిమారుత్ జర్నలిస్టు సంఘాల నేతలు ఎన్. వెంకట్రావు, ఎం. పాపారావు, ఆంధ్రజ్యోతి వెంకట్రావ్, కె.సైదులు, ఖదీర్, సాగర్, కూరాకుల గోపి, ఉషోదయం శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, కోటేశ్వరరావు, పెండ్ర అంజయ్య, కె.రాంబాబు, శ్రీధర్,శివారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)

అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి వర్తింప జేస్తాం అన్నారు. ముఖ్యమంత్రి మానస పుత్రిక గృహలక్ష్మి పథకమని పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. తెలంగాణలో సంపద పెంచి, పేదలకు పంచడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శం గా ఉందని, బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు.మళ్ళీ ఇలాంటి పథకాలు మనకు పూర్తి స్థాయిలో అందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ను గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డెప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డెప్యూటీ మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్ లు దాదే అమృతమ్మ సతీష్, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి రావు, , పగడాల శ్రీవిద్య నాగరాజు, శీలంశెట్టి రమా వీరభద్రం, మదురి ప్రసాద్, బుర్రి వెంకట్ కుమార్, మాటేటి అరుణ, పసుమర్తి రాం మోహన్, బుడిగం శ్రీను, మాజీ కార్పొరేటర్ కు తోట రామారావు, మాటేటి నాగేశ్వర రావు, పొన్నం వెంకటేశ్వర్లు, బుర్రి వినయ్ కుమార్, కన్నం ప్రసన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఫలితాలలో రబ్బాని ప్రతిభ

**(ఇల్లందు-విజయంన్యూస్):**

ఇటివల విడుదలైన పోలిస్ కానిస్టేబుల్ ఫాలితల్లో ఇల్లందు మొండితోగు ఉపసర్పంచ్ ఎండి షేక్ అలీ కుమారుడు రబ్బాని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. ఎస్సై ఫలితాల్లో కేవలం 5 మార్కులతో ఎస్సై ఉద్యోగం కోల్పోవడం జరిగింది . రబ్బాని కానిస్టేబుల్ గా ఎంపీ కావడం పట్ల మొండితో గు గ్రామపంచాయతీ కార్యదర్శి మోజేష్ తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.



రబ్బాని ఆరు నెలల పాటు ఎస్సై ఎంపికకు కృషి చేశారు.